నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నల్లగొండ

మంగళవారం 14 నవంబర్ 2023
TUESDAY, NOVEMBER 14, 2023
NALGONDA
పేజీలు PAGES : 12

# నేడు హాలియాకు సీఎం కేసీఆర్



**బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో ప్రసంగించనున్న ముఖ్యమంత్రి**

**బహిరంగ సభకు భారీ ఏర్పాట్లు**

**స్వచ్ఛందంగా తరలివచ్చేందుకు గులాబీ శ్రేణులు, ప్రజలు సన్నద్ధం**

**ఏర్పాట్లను పరిశీలించిన ఎంపీ బడుగుల, బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే భగత్**

12లో..



అనుములలో సీఎం సభా ఏర్పాట్లను ఎమ్మెల్యే అభ్యర్థి భగత్‌తో కలిసి పరిశీలిస్తున్న ఎంపీ బడుగుల, ఎమ్మెల్సీ కోటిరెడ్డి

అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి కేసీఆర్ మంగళవారం హాలియాకు రానున్నారు. హాలియా మున్సిపాలిటీ పరిధిలోని అనుముల గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే సాగర్ నియోజకవర్గ ప్రజా ఆశ్వీరాద సభలో ప్రసంగించనున్నారు. ఇందుకోసం పార్టీ నాయకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. సభకు నియోజకవర్గ నలుమూలల నుంచి పెద్ద ఎత్తున జన సమీకరణ చేస్తున్నారు. ముఖ్యమంత్రిని చూసేందుకు, ఆయన ప్రసంగం వినేందుకు పార్టీ శ్రేణులతోపాటు ప్రజలు స్వచ్ఛందంగా తరలి వచ్చేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. సభా వేదిక ఏర్పాట్లను ఎంపీ బడుగుల లింగయ్యాయాదవ్, ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచంద్‌నాయక్, పార్టీ నాయకులు సోమవారం పర్యవేక్షించారు. హెలిప్యాడ్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్, ఎస్పీ అపూర్వారావు పరిశీలించారు.

*– హాలియా, నవంబర్ 13*

# నేడు చిట్యాలలో మంత్రి కేటీఆర్ రోడ్ షో

**భారీ జన సమీకరణకు ఏర్పాట్లు**



*చిట్యాల, నవంబర్ 13 :* బీఆర్ఎస్ నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య గెలుపు కోసం ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ మంగళవారం చిట్యాలలో రోడ్ షో నిర్వహించనున్నారు. ఉదయం 11 నుంచి 12 గంటల మధ్యలో ఈ కార్యక్రమం సాగనుంది. చిట్యాలలోని పాల కేంద్రం వద్ద మంత్రి కేటీఆర్‌కు ఘన స్వాగతం పలికిన అనంతరం అక్కడి నుంచి బైక్ ర్యాలీ ద్వారా కనకదుర్గ సెంటర్‌కు వస్తారు. అక్కడ బహిరంగ సభలో మంత్రి కేటీఆర్ ప్రసంగిస్తారు. రోడ్ షో విజయవంతానికి పార్టీ నాయకులు అన్ని ఏర్పాట్లు చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల నుంచి సుమారు 30వేల మంది ముఖ్య కార్యకర్తలు వచ్చేలా సన్నద్ధం చేస్తున్నారు. రోడ్ షోలో జడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గుత్తా అమిత్‌రెడ్డి, చెరుకు సుధాకర్ పాల్గొననున్నారు.

# కాంగ్రెస్‌కు బిగ్ షాక్

**గులాబీ గూటికి పాల్వాయి స్రవంతి**

**మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నేత**



మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు పాల్వాయి స్రవంతిరెడ్డి, చిత్రంలో బీఆర్ఎస్ మునుగోడు అభ్యర్థి, ఎమ్మెల్యే కూసుకుంట్ల

8లో..

మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు బిగ్ షాక్ తగిలింది. దివంగత నేత పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి కూతురు, గత ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన పాల్వాయి స్రవంతిరెడ్డి బీఆర్ఎస్‌లో చేరారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యే టిక్కెట్ ఆశించి భంగపడిన ఆమె.. సోమవారం హైదరాబాద్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ సమక్షంలో గులాబీ కండువా కప్పుకొన్నారు. ఆమెతోపాటు ఎన్నో ఏండ్లుగా కాంగ్రెస్‌లో ఉన్న నాయకులు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరారు. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఒంటెద్దు పోకడపై తీవ్రంగా మండిపడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది.

*– చండూరు, నవంబర్ 13*

మరోసారి ఆశీర్వదించండి..

# మరింత అభివృద్ధి చేస్తా



దామరచర్ల మండలం తిమ్మాపురంలో ప్రజలకు నమస్కరిస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు

**తండాల తలరాత మార్చింది సీఎం కేసీఆరే..**

**నాటి బీడు భూములన్నీ నేడు సస్యశ్యామలం**

**ప్రతి గ్రామంలో అభివృద్ధి ఫలాలు.. సంక్షేమ పథకాలు**

**పారిశ్రామికంగా అభివృద్ధి పరుస్తా.. ఉద్యోగ అవకాశాలు కల్పిస్తా**

**మిర్యాలగూడ అభ్యర్థి, ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు**

2లో..

# కాంగ్రెస్‌కు ఓటమి భయం

**అందుకే దాడులకు తెగబడుతున్నది**

**ఎవరూ భయపడొద్దు.. అండగా ఉంటా**

**బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి**

3లో..



నల్లగొండ మండలం తొరగల్లు గ్రామంలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

# 73 నామినేషన్ల తిరస్కరణ

**ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నామినేషన్ల పరిశీలన పూర్తి**

**బరిలో మొత్తం 355 మంది అభ్యర్థులు**

12లో..